సన్నరకం సాగుపై రైతులు దృష్టి సారించాలి

- ఎమ్మెల్యే డా. సత్యనారాయణ

తిమ్మాపూర్ రూరల్, అక్టోబర్ 14: సన్న రకం వరి ధాన్యానికి మార్కెట్లో డిమాండ్ ఉందని, రైతులు కూడా వాటిసాగుపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. రేణికుంటలో సోమవారం అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్‌తో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సన్న రకం వరి సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, అందులో భాగంగానే సాగు చేసే రైతులకు రూ.500 బోనస్ ఇస్తున్నదని గుర్తు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, గ్రామాధ్యక్షుడు తెలకపల్లి రాజు, కృష్ణబాబు, నాయకులు బి. రాజు, జ్యోతి, శ్రీధర్, కొండల్‌రావు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత

వీణవంక, అక్టోబర్ 14: వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని మాట ఇచ్చి తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్నదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. సోమవారం మండలంలో పలు చోట్ల జరిగిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, అన్ని వర్గాల ప్రజల ఓట్లు దండుకోవడానికే 420 హామీలు ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్‌రావు, జిల్లా సభ్యత్వ నమోదు కో కన్వీనర్ నరసింహరాజు, మండల ప్రధాన కార్యదర్శి సదానందం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ

కిక్కిరిసిన బస్టాండ్

- పెరిగిన ప్రయాణికులు
- బస్సులు లేక అవస్థలు

తెలంగాణచౌక్, అక్టోబర్ 14: బతుకమ్మ, దసరా పండుగల సెలవులు ముగియడంతో సొంత గ్రామాలకు వచ్చిన వారు తిరుగు ప్రయాణమవడంతో సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. ఈ నెల 15 మంగళవారం నుంచి పాఠశాలలు తెరుచుకుంటున్న తరుణంలో పిల్లలతోపాటు తల్లిదండ్రులు ఉద్యోగ ప్రాంతాలకు తరలుతున్నారు. కాగా, కరీంనగర్ నుంచి జేబీఎస్ వైపు వెళ్లే ప్రయాణికులు ఎక్కువ ఉండడంతో రోజూ నడిచే 315 బస్సులతో పాటు అదనంగా 200 బస్సులను నడిపించారు. హైదరాబాద్ రూట్‌తోపాటు వరంగల్, నిజామాబాద్, మంచిర్యాల, గోదావరిఖని వైపు రద్దీ అధికంగా ఉండగా, వివిధ డిపోల నుంచి బస్సులు రప్పించినా సరిపోకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. సీట్ల కోసం పోటీ పడగా, దొరకని వారు నిల్చొని ప్రయాణించారు. హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులు కొందరు బస్టాండ్ బయట ఉన్న టాక్సీలను కిరాయి తీసుకొని వెళ్లారు.

సమన్వయం చేసిన ఆర్ఎం

ఆర్ఎం సుచరిత బస్టాండ్‌లో ఉదయం నుంచి రాత్రి వరకు విధులు నిర్వర్తిస్తూ సిబ్బందిని సమన్వయం చేశారు. రద్దీని బట్టి బస్సులను ఏర్పాటు చేశారు. సోమవారం ఒక్క రోజే 4.85 లక్షల మంది ప్రయాణికులు కరీంనగర్ రీజియన్ పరిధిలో ప్రయాణించినట్లు తెలిపారు. జేబీఎస్‌కు 615 బస్సులను నడిపించినట్లు చెప్పారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Elaveni Sai Kiran, S/o: Kistaiah, Age: 30 years, Occ: Private employee, R/o: Q.No. D-802, Godavarikhani village Ramagundam mandal of Peddapally dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages, Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

In Challur village, a RCC slab house bearing number 8-16/7, total to an extent of 380.34 Square yards its equivalent to an extent of 317.96 Square meters, in which a constructed RCC slab house was to an extent of 886.41 Square feets and open place to an extent of 281.85 Square yards, within the boundaries

North: Plot of Others
South: GP Road
East: House of Elkapelly Sadaiah
West: GP Road

is situated at Challur village Veenavanka mandal of Karimnagar dist

Date: 14-10-2024

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

నమస్తే తెలంగాణ CLASSIFIED

కావలెను

jobs Apply Now!

★**మ్యారేజ్ బ్యూరో నందు పని చేయుటకు** అమ్మాయి కావాలి. చదువుతో నిమిత్తం లేకుండా మంచి వాక్చాతుర్యం గల నమ్మకంతో పర్మినెంట్‌గా పనిచేసే అమ్మాయి కావలెను. సంప్ర।। సెల్: 8341220970

NTK-335282

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైనుకి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

ఇంకెన్నాళ్లో అవస్థలు?

- ఉన్నతాధికారులు పట్టించుకోరు
- సమస్యలు పరిష్కరించరు
- అర్జీలు ఇచ్చుడెందుకు?
- ప్రజావాణికి వచ్చుడెందుకు?
- అర్జీదారుల ఆవేదన
- కలెక్టర్ ఎదుట దరఖాస్తు విసిరేసి ఓ వృద్ధుడి నిరసన

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్, అక్టోబర్ 14 : 'మాకు జరుగుతున్న అన్యాయంపై ఉన్నతాధికారులు పట్టించుకోరు. మా సమస్యలు పరిష్కరించరు. ఇచ్చిన దరఖాస్తులు ఇచ్చినట్లుగా చెత్తకుప్పలో వేస్తున్నారు. ఇక అర్జీలు ఇచ్చుడెందుకు? ప్రజావాణికి వచ్చుడెందుకు' అంటూ పలువురు అర్జీదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి వారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారి గోడు వినకుండా, ఫిర్యాదులు ఇలా తీసుకుని అలా సంబంధిత అధికారులకు అందజేస్తున్నారే తప్ప, పరిష్కారమార్గాలు మాత్రం చూపడం లేదని మండిపడుతున్నారు. ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటే తాము ఇబ్బందుల నుంచి గట్టెక్కేవారమని, అధికారుల వ్యవహార శైలే సమస్యల పరిష్కారానికి గొడ్డలి పెట్టులా మారుతున్నదంటూ ధ్వజమెత్తుతున్నారు. తన సమస్యపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఓ వృద్ధుడు కలెక్టర్ ఎదుటే తన దరఖాస్తు నేలకేసి విసిరి కొట్టి నిరసన తెలిపాడు. తనకు న్యాయం చేసే దాకా ఇక్కడి నుంచి కదిలేది లేదంటూ

కొరవడిన సమయపాలన

నిర్దిష్ట సమయానికి ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతున్నా, అధికారులు మాత్రం ఆలస్యంగా వస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉదయం పదిన్నర గంటలకు మొదలయ్యే ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు అందుకునేందుకు జిల్లా ఉన్నతాధికారులు విధిగా హాజరుకావాల్సి ఉంటుంది. అయితే, పదకొండు దాటినా రాకపోగా, కేవలం జిల్లా రెవెన్యూ అధికారి పవన్‌కుమార్ మాత్రమే దరఖాస్తులు స్వీకరించడంపై పలువురు ఫిర్యాదుదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నామ్‌కేవాస్తేగా వస్తూ ఇలా దరఖాస్తులు తీసుకుని, అలా సంబంధిత విభాగాల సిబ్బందికి అందజేస్తున్నారనే ఆరోపణలు చేశారు. తాము అందజేస్తున్న ఫిర్యాదులపై తమకు న్యాయం జరుగకున్నా, ఉన్నతాధికారులు ఫిర్యాదులు పరిశీలిస్తేనైనా తమకు సంతృప్తి కలుగుతుందని బహిరంగంగానే వ్యాఖ్యానిస్తుండడం గమనార్హం.

ఫిర్యాదుల స్వీకరణ టేబుల్ ఎదుట బైఠాయించాడు. తాను ఇప్పటికే యాభైకి పైగా దరఖాస్తులు ప్రజావాణిలో అందించినా, ఇప్పటివరకు న్యాయం జరుగలేదని, తహసీల్ అధికారులు, భూకబ్జాదారులు కుమ్మక్కవడంతోనే తన భూమి తనకు దక్కకుండా పోతుందంటూ రోదించాడు. అధికారులను దూషిస్తూ వృద్ధుడు కేకలు వేయడంతో ప్రజావాణిలో దరఖాస్తులు తీసుకుంటున్న యంత్రాంగం ఒక్కసారిగా విస్తుపోయింది. వెంటనే తేరుకుని సమస్య పరిష్కరిస్తామని సముదాయించినా, ససేమిరా అనడంతో పోలీసులు వృద్ధుడిని బలవంతంగా బయటకు లాక్కెళ్లారు. కాగా, సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు 127 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. దసరా సందడి ఇంకా కొనసాగుతుండగా, అటు ప్రజలు, ఇటు అధికారులు కూడా హాజరుకాలేదని స్పష్టమవుతున్నది.

పోలీసులతో గెంటివేయించారు

వెంకటయ్యను లాక్కెళ్తున్న పోలీసులు

నేను కొన్నేళ్ల క్రితం రాంపూర్ నుంచి నగరానికి వలస వచ్చి ఇక్కడే స్థిరపడ్డా. మా ఊరిలో 714 సర్వే నంబర్‌లో నా తల్లి పేర కొంత భూమి ఉండగా, దానిని బంధువులు కొందరు నాకు తెలియకుండా ఇతరులకు విక్రయించారు. దీనిపై సంబంధిత రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన. ఎలాంటి స్పందన లేకపోవడంతో ప్రజావాణిలో అర్జీ ద్వారా సమస్య వివరించిన. పది నెలలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోకపోవడంతో ఆగ్రహానికిలోనై అధికారుల ఎదుట బైఠాయించిన. అయినా, వారు మాత్రం నాకు ఎలాంటి భరోసా ఇవ్వకుండానే పోలీసులతో బయటకు గెంటివేయించారు. నా గోడు చెప్పుకొనేందుకు కలెక్టర్‌ను కలిసే అవకాశం కల్పించాలంటూ పోలీసులను దీనంగా వేడుకున్నా, కనికరించలేదు.

- కన్నం వెంకటయ్య, రాంపూర్ (హుజూరాబాద్ మండలం)

ఎస్సీల్లోని అన్ని కులాలకు న్యాయం చేయండి

సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించినట్లు ఎస్సీ వర్గీకరణ తర్వాతే రాష్ట్రంలో ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేయాలి. కొద్దిరోజుల క్రితం ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్టు, నర్సింగ్ ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈపోస్టులన్నీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం భర్తీ చేసి, ఎస్సీల్లోని అన్ని కులాలకు న్యాయం చేయాలి.

-ఎస్సీ, మాదిగ ల్యాబ్ టెక్నీషియన్, నర్సింగ్ అండ్ ఫార్మాసిస్ట్ అసోసియేషన్ సభ్యులు

20 ఏళ్ల నుంచి విరాసత్ కావడం లేదు

నా భర్త బత్తిని వెంకటయ్య 2005లో చనిపోయాడు. సర్వే నం.17సిలో ఆయన పేరిట 30 గుంటల భూమి మాగ్రామంలో ఉన్నది. దీనిని నా పేర విరాసత్ చేయాలంటూ ఆనాడే దరఖాస్తు చేసుకున్న. ఇరవై ఏళ్లు కావస్తున్నా ఇప్పటికీ విరాసత్ కాలేదు. నాపేర పట్టా మార్పిడి కాలేదు. అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా, కనికరించడం లేదు. కలెక్టర్‌ను పదిసార్లు కలిసిన, అధికారులపై చర్యలు లేవు. నాకు న్యాయం జరుగుత లేదు.

-బత్తిని సత్తెమ్మ, ఆరెపల్లి (కరీంనగర్)

పట్టాభూమిని అసైన్డ్‌గా చెబుతున్నారు

మా గ్రామంలోని 1405 సర్వేనంబర్‌లో 2.37 గుంటల భూమి 1998లో కొనుగోలు చేసిన. పట్టాదారు పాసుబుక్కు వచ్చింది. 1బీలో కూడా నమోదైంది. ప్రస్తుతం నేనే సాగుచేసుకుంటున్న. అయితే, ఇటీవల కాలంలో ఈభూమి అసైన్డ్ ల్యాండ్‌గా రికార్డుల్లో నమోదైంది. దీనిపై అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. ప్రజావాణిలోనైనా పరిష్కారం లభిస్తుందని వస్తే, ఇక్కడ కూడా అవే పరిస్థితులు ఎదురవుతున్నాయి. నేను శారీరకంగా అనేక సమస్యలు ఎదుర్కొంటుండగా, మా గ్రామంలోని కొంతమంది అధికారులతో కుమ్మక్కై నాభూమి కూడా నాకు కాకుండా చేస్తున్నారు. ఇప్పటికీ నాలుగుసార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేశాను. నా సమస్యకు మాత్రం పరిష్కారం లభించలేదు.

- పుప్పాల వీరస్వామి, జగ్గయ్యపల్లి (జమ్మికుంట)

ఈవీఎంల గోదాం తనిఖీ

కలెక్టరేట్, అక్టోబర్ 14 : నగరంలోని అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయం సమీపంలో గల ఎలక్ట్రానిక్ వోటింగ్ యంత్రాల గోదాంను కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం తనిఖీ చేశారు. పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో గోదాం తాళం తీయించి, గదిలో ఉన్న ఈవీఎంలు, వీవీప్యాట్లు పరిశీలించారు. అనంతరం సీల్ వేయించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో శిక్షణ ఐఏఎస్ అధికారి అజయ్‌కుమార్, ఆర్డీవో మహేశ్వర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు మిల్కూరి వాసుదేవరెడ్డి, మడుపు మోహన్, సత్తినేని శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, కళ్యాడపు ఆగయ్య, సిరిసిల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కళాశాలల బంద్ విజయవంతం

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 14 : జిల్లాలోని డిగ్రీ, పీజీ కళాశాలల బంద్ విజయవంతం అయినట్లు కళాశాలల యాజమాన్యాల సంఘం జిల్లా కో-ఆర్డినేటర్ గోవిందవరం కృష్ణ, సంఘం బాధ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, పీజీ కళాశాలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడం, ఇతర సమస్యలపై సీఎంను కలుద్దామన్నా సమయం ఇవ్వకపోవడంతో ఈ నిరవధిక బంద్‌కు పూనుకున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేయాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

రామడుగు, అక్టోబర్14 : సదిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గణితంలో నిర్వహించనున్న ప్రతిభ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. పదేండ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థులకు ప్రతిభ పరీక్షలు నిర్వహిస్తూ, ప్రతిభావంతులను ఎంపిక చేసి కార్పొరేట్ స్థాయి కళాశాలల్లో సదిశ ఫౌండేషన్ ఫీజులు చెల్లించి నాణ్యమైన ఇంటర్ విద్యను ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రతిభ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు నవంబర్ 7లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గణితశాస్త్ర ప్రతిభ పరీక్ష నవంబర్ 10న జరుగుతుందని, ఆసక్తి కలిగిన విద్యార్థులు మరిన్ని వివరాల కోసం Sadisha.org వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

'చలో నిజామాబాద్' విజయవంతం చేయాలి

రామడుగు, అక్టోబర్14: ఈ నెల 16వ తేదీన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, వాటి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో భాగంగా నిర్వహించనున్న చలో నిజామాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి తడగొండ శంకర్ సోమవారం శంకర్ ఒక ప్రకటనలో కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ హాజరు కానున్నారని, క్షేత్రస్థాయి నుంచి మొదలు మండల, నియోజకవర్గ స్థాయి నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

అనర్హులను తొలగించాలి

గన్నేరువరం, అక్టోబర్ 14: మండలంలోని వివిధ గ్రామాల్లో అనేక మంది అనర్హులు పెన్షన్ పొందుతున్నారని, వారిని గుర్తించి వెంటనే తొలగించాలని సీపీఐ నాయకులు సోమవారం ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ సీపీఐ మండల సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం, కోశాధికారి ఘర్షకుర్తి శ్రీనివాస్, మండల నాయకులు కూన మల్లయ్య, బోయిని మల్లయ్య, కూన కిష్టయ్య, ఎండీ నయీం తదితరులు ఉన్నారు.

కరెంటు మోటర్ల చోరీ

శంకరపట్నం, అక్టోబర్ 14: గుర్తు తెలియని వ్యక్తులు రాత్రుళ్లు వ్యవసాయ బావుల వద్ద కరెంటు మోటర్ల చోరీకి పాల్పడుతున్నారు. తాజాగా ఆదివారం రాత్రి అర్కండ్ల శివారులోని వ్యవసాయ బావుల వద్ద నేదురు భూమయ్య కరెంటు మోటారును, ఆ పక్కనే గల చిలువేరి చంద్రయ్య బావికి గల కరెంటు మోటారును దుండగులు ఎత్తుకెళ్లారు. సదరు రైతులు ఆదివారం సాయంత్రం పొలం పనులు ముగించుకుని ఇంటికి రాగానే రాత్రి పూట దొంగలు వారి కరెంటు మోటార్లను ఎత్తుకెళ్లారని, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కే రవి తెలిపారు.

చెల్లుబాటులోనే రూ.10 నాణెలు

మానకొండూర్ రూరల్, అక్టోబర్ 14: పది రూపాయల నాణెలు చెల్లుబాటులోనే ఉన్నాయని, క్రయవిక్రయాల్లో ఎవరైనా తీసుకోనట్లయితే ఫిర్యాదు చేయాలని మానకొండూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ మహ్మద్ అర్షద్ అలీ సూచించారు. సోమవారం మానకొండూర్ మండల కేంద్రంలో పలు దుకాణాల్లో, ప్రధాన రహదారుల వెంట, ముఖ్య కూడళ్లలో, ప్లకార్డులతో సిబ్బందితో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. రూ. పది నాణెలకు సంబంధించి అపోహలు నమ్మవద్దని సూచించారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, వివిధ షాపుల ఓనర్లు, ప్రజలు పాల్గొన్నారు.

విష్ణుకు ఎమ్మెల్యే పరామర్శ

రామడుగు, అక్టోబర్ 14 : గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు, అతడి భార్య రమ్యకృష్ణ ఆదివారం సాయంత్రం మ్యాకవెంకయ్యపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. కాగా, రమ్యకృష్ణ తలకు గాయమై అపస్మారక స్థితిలోకి వెళ్లారు. వీరిద్దరినీ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వేర్వేరుగా హాస్పిటల్‌కు వెళ్లి విష్ణును పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. విష్ణుకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఇక్కడ నాయకులు ఉప్పుల అంజనీ ప్రసాద్, కోల రమేశ్, రెండ్ల రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జీవీఆర్

మానకొండూర్ రూరల్, అక్టోబర్ 14: మండల కేంద్రానికి చెందిన జెడల రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని సోమవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, నాయకులు గడ్డం సంపత్, పిండి సందీప్, కొమ్ము రవి తదితరులు ఉన్నారు.

పూలే విగ్రహ ధ్వంసంపై నిరసన

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్14: వరంగల్ జిల్లా దేశాయిపేటలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ సందెల వెంకన్న ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ... పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జనార్దన్, స్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

త్వరలో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల గుర్తింపు

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 14: పట్టణంలోని చెరువులు, కుంటలకు త్వరలోనే హద్దులను నిర్ణయించనున్నట్లు హుజూరాబాద్ తహసీల్దార్ కే కనకయ్య తెలిపారు. తమ భూములు ఎఫ్‌టీఎల్‌లో, బఫర్ జోన్‌లో ఉన్నాయో తెలియక ఆందోళనలో ఉన్న ప్రజలు విషయాన్ని సోమవారం తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించారు. హుజూరాబాద్ పట్టణంలో మోడల్ చెరువు, గుండ్ల చెరువు, గంగోని కుంటతోపాటు పలు కుంటలు ఉన్నాయని, వీటికి అతి త్వరలోనే హద్దులు నిర్ణయించి ఎఫ్ఈఎల్, బఫర్ జోన్లను గుర్తిస్తామని తెలిపారు.

ఆర్టీఐ కమిషనర్లను నియమించాలి

తెలంగాణచౌక్, అక్టోబర్ 14: సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలని యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ ఉమ్మడి జిల్లా కన్వీనర్ స్వామిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని ప్రెస్ భవనంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీఐ కమిషనర్లను నియమించపోవడంతో సమాచార హక్కు చట్టం లక్ష్యం నెరవేరడంలేదన్నారు. కార్యక్రమంలో ఫోరం నాయకులు లక్ష్మణమూర్తి, శేఖర్, సరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కొలువులు సాధించిన యువకులకు సన్మానం

శంకరపట్నం, అక్టోబర్ 14: మండలంలోని గద్దపాక ఎస్సీ కాలనీలో సర్కారీ కొలువులు సాధించిన ఇద్దరు యువకులను సోమవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. గురుకుల టీచర్ ఉద్యోగంతో పాటు ఇటీవల డీఎస్సీ ఫలితాల్లో హిందీ టీచర్ పోస్ట్ సాధించిన యంసూరి ప్రవీణ్, పోస్ట్ మాన్ ఉద్యోగం సాధించిన పులికోట విక్రమార్కను సోమవారం మాజీ వైస్ ఎంపీపీ పులికోట రమేశ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, యువకులు పాల్గొన్నారు.

బోగస్ మాటలు కాదు బోనస్ ఇవ్వండి

గంగాధర, అక్టోబర్ 14: కాంగ్రెస్ పార్టీ నాయకులు బోగస్ మాటలు మానుకుని రైతులు పండించిన ధాన్యానికి బోనస్ ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సోమవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా పెట్టుబడి సాయం ఇవ్వలేదని, ఏక కాలంలో రుణమాఫీ చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులకు పెట్టుబడి సాయం అందజేయడంతో పాటు, వారు పండించిన ధాన్యానికి బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం సేకరించాలని కోరారు.

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌ను కలిసిన పీఆర్‌టీయూ నాయకులు

రామడుగు, అక్టోబర్14 : వెదిరలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారదను సోమవారం పీఆర్‌టీయూ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు, ఉపాధ్యాయినులు ఎదుర్కొంటున్న సమస్యలను శారద దృష్టికి తీసుకెళ్లారు. ఇక్కడ పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ముసుకు తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు కర్యాద మల్లారెడ్డి, రామడుగు, గంగాధర మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చాడ శ్రీనివాస్‌రెడ్డి, రామిడి సత్యనారాయణరెడ్డి, శ్యాంసుందర్ తదితరులు ఉన్నారు.

'ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల'తో బడులకు ముప్పు

మానకొండూర్ రూరల్, అక్టోబర్ 14: రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేయాలని నిర్ణయించిన ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో గ్రామీణ పాఠశాలలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని మానకొండూర్ పీఆర్‌టీయూ ప్రెసిడెంట్ జీవన్ రెడ్డి కేతిరి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ప్రెస్ నోట్ విడుదల చేశారు. గ్రామీణ ప్రాంతాల పాఠశాలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం మరోసారి పునరాలోచన చేయాలని కోరారు.

ఆర్టీసీ బస్సు ఢీ: బాలుడికి గాయాలు

తిమ్మాపూర్, అక్టోబర్ 14: ఆర్టీసీ బస్సు ఢీకొని బాలుడికి తీవ్ర గాయాలైన ఘటన అలుగునూర్‌లో సోమవారం ఉదయం చోటు చేసుకున్నది. స్థానికుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన కన్నం వినయ్ (15) దుర్గామాత శోభాయాత్రలో పాల్గొని తన స్నేహితులతో కలిసి రోడ్డు పక్కన నిలుచున్నాడు. అదే సమయంలో వరంగల్ నుంచి నిజామాబాద్ వెళ్తున్న బస్సు అలుగునూర్ శివారులో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి రోడ్డు పక్కన ఉన్న వినయ్‌ని ఢీ కొన్నది. దీంతో బాలుడికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చేతుల పరిశుభ్రత దినోత్సవ బ్యానర్ ఆవిష్కరణ

కలెక్టరేట్, అక్టోబర్ 14: అక్టోబర్ 15న నిర్వహించనున్న ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకుని, యూనిసెఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన బ్యానర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం కలెక్టర్ పమేలా సత్పతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, పాఠశాలల్లో, మహిళా సంఘాల సమావేశ